క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

వాజేడు: మండలంలోని బాలికల మినీ గురుకులంలో కాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023–2024 సంవత్సరానికి గాను ఒకటవ తరగతిలో 30, రెండవ తరగతిలో 1, మూడవ తరగతిలో 3, నాల్గవ తరగతిలో 1 కాళీగా ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తులు చేసుకోవడానికి మే 4 వరకు చివరి తేదీ ఉన్నట్లు తెలిపారు. విద్యార్థిని, వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డులతో పాటు రేషన్ కార్డు, ఫోన్ నంబర్ ఉండాలన్నారు.

నేడు 'కంటి వెలుగు'

మహాముత్తారం: మండలంలోని ములుగుపల్లి గ్రామంలో నేడు (సోమవారం) కంటివెలుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో 18సంవత్సరాలు నిండిన యువతి, యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కంటిపరీక్షలు చేయించుకోవాలని కోరారు.

నియామకం

మహాముత్తారం: కాంగ్రెస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శిగా మండలంలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన నూనావత్ దన్‌సింగ్‌ను నియమించారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలమేరకు నియమించినట్లు నాయకులు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, మండల నాయకులకు దన్‌సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.

కమిటీ ఎన్నిక

మల్హర్: మండలంలోని మల్లారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా నేరడుకొమ్మ రాజేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడిగా లింగన్నపేట మురళి, ప్రధాన కార్యదర్శిగా గిర్నేని రాజేశ్వర్‌రావు, కోశాధికారిగా పాలసని రవీందర్‌రావు, కార్యదర్శిగా లింగన్నపేట శ్రీధర్, ముఖ్య సలహాదారుడిగా భూక్యా రాజునాయక్, సలహాదారుడిగా ముంజం శంకర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆవిర్నేని ప్రకాష్‌రావు, శ్రీనివాసరావు, మాధవరావు, రూపేష్‌రావు, ఆగరావు, నాగరాజు, స్వామిరావు తదితరులు పాల్గొన్నారు.

సారయ్య మృతికి సంతాపం

కాటారం: కాటారం మండల సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు నారమల్ల సారయ్య మృతిపై ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు ఆదివారం సంతాపం తెలిపారు. ధన్వాడలో సారయ్య మృత దేహానికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు సంఘం నాయకులు, పలు కుల సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు సంఘం నాయకులు సారయ్య కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. జర్నలిస్టు సంఘాల నాయకులు వంశీ, శ్రీనివాస్, మంథెన సమ్మయ్య, బండ మోహన్, ఎంఎల్ఎస్ మూర్తి, కొట్టె శ్రీశైలం ఉన్నారు.

వరికోతలు ప్రారంభం

- వాతావరణ మార్పులతో రైతుల్లో ఆందోళన

మంగపేట: మండలంలోని పలు గ్రామాల్లో యాసంగి వరి కోతలు ప్రారంభమయ్యాయి. మండలంలోని కమలాపురం, మంగపేట, చెరుపల్లి, తిమ్మంపేట, కోమటిపల్లి, నర్సింహాసాగర్ తదితర గ్రామాల్లో దాదాపు 13,000 ఎకరాల్లో వరి పంట సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారుల అంచనా వేశారు. అదనంగా మరో 5000 ఎకరాలకు పైగా సాగు చేసినట్లు తెలుస్తోంది. సాధారణ వరితో పాటు మండలంలోని నర్సింహాసాగర్, రాజుపేట, కోమటిపల్లి, మంగపేట తదితర గ్రామాల్లో రైతులు మేల్ ఫిమేల్ వరి పంటను సుమారు 1000 నుంచి 1500 ఎకరాల్లో సాగు చేశారు. ప్రస్తుతం పంట గింజ దశలో ఉంది. ఇదిలా ఉండగా డిసెంబర్ మొదటి వారంతో నాట్లు వేసిన వరి పంట కోతదశకు చేరుకుంది. కోతదశలో ఉన్న వేలాది ఎకరాల్లో వరి పంటను మరో వారం రోజుల వరకు కోతలు కోయాల్సి ఉన్నప్పటికి వాతావరణ మార్పు వలన రైతులు భయంతో ముందుగానే కోతలు ప్రారంభించారు. గత నెల 31న మండలంలో భారీ గాలులతో


తిమ్మంపేట వద్ద వరి కోస్తున్న హార్వెస్టర్

కూడిన వర్షం పడింది. దీంతో ఆపటు కమలాపురం, మంగపేట, బోరునర్సాపురంలో పలు ప్రాంతాల్లో వడగళ్లు పడటంతో ధాన్యం నేల రాలడంతో తీవ్ర నష్టం జరిగిందని బాధిత రైతులు వాపోతున్నారు. అలాగే జనవరి, ఫిబ్రవరి మధ్య నాట్లు వేసిన పంట గింజ దశలో ఉండటంతో వడగళ్ల వర్షం పడితే నష్టం జరిగే అవకాశం ఉందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.


కోతదశలో ఉన్న పొలాలు

ఘనంగా ఈస్టర్ వేడుకలు


వెంకటాపురం(కె): ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని లివింగ్ గాడ్ చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలో మండపాక, రాజుపేట, తుపాకులగూడెం, కన్నాయిగూడెం, చిన్నబోయినపల్లి, తాళ్లగడ్డ, క్రాస్‌రోడ్డు, ముకునూరు ప్రాంతాలకు చెందిన విశ్వాస్తులు, పెద్దలు, పిల్లలు, యువకులు లివింగ్ గాడ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. లివింగ్ గాడ్ చర్చి పాస్టర్ సామెల్ సన్ ప్రత్యేక ప్రార్థనలు చేసి పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో లాజర్, ఆంధ్రయ్య, రాజు, ఆర్. రాజు, బాబన్న, జయపాల్, కుమారస్వామి, నరేష్, అబ్రహం పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకను క్రైస్తవలు చర్చిల్లో ఆదివారం నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని సెంటనరి మెతడిస్టు చర్చిలో పాస్టర్ విజయ్ చందర్, బోదాపురం జీటీ ఎస్ఎస్ఎస్ చర్చిలో పాస్టర్ లాకా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు.


ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ సామెల్

ఇసుక అక్రమ తరలింపు


సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు


రోడ్డు పక్కన ఉన్న ఇసుక డంప్‌లు

ఏటూరునాగారం: మండలంలోని రామన్నగూడెం గోదావరి నదిలో నుంచి ఎలాంటి అనుమతి లేకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. రామన్నగూడెం పుష్కరఘాట్ సమీపంలో ఇసుకనుతోడి ట్రాక్టర్ల ద్వారా కూతవేటు దూరంలో భారీగా డంప్ చేస్తున్నాడు. ఈ మేరకు స్థానికులు తహసీల్దార్‌కు సమాచారం ఇవ్వగా మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కార్యాలయానికి తరలించారు. అయితే ఎలాంటి అనుమతి లేకుండానే ట్రాక్టర్ల ద్వారా రోడ్డు పక్కనే భారీగా ఇసుకను డంప్ చేయడం గమనార్హం. గోదావరిలో ఇసుకను తీయాలంటే రెవెన్యూ కార్యాలయానికి డీడీ తీసి ఇవ్వాలి, గ్రామ పంచాయతీ అనుమతి విధిగా తీసుకోవాల్సి ఉంటుంది. అవేమి లేకుండానే రూ.లక్షల విలువ చేసే ఇసుకను అక్రమంగా దోచుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే గోదావరిలో కూలీలతో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించారా లేక మిషనరీ ఉపయోగించారనే విషయాన్ని రెవెన్యూ అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, గోదావరిలో ఎలాంటి ఇసుక క్వారీలు కానీ, తవ్వకాలు కానీ అనుమతి ఇవ్వొద్దని గత ఏడాది వరదల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులకు తెలిపాడు. ఇసుక క్వారీలు, తవ్వకాల వల్ల వరద గ్రామాల మీదకు వచ్చి పడుతుందనే ఉద్దేశంలో తవ్వకాలకు అనుమతి లేదని, పూర్తిగా ఆ ప్రాంతాల్లో క్వారీలు నిషేధించడం జరుగుతుందని కూడా అధికారులు వెల్లడించారు. అయినప్పటికీ గోదావరిలో ఇసుక తోడడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ సంజీవను వివరణ కోరగా అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కార్యాలయానికి తరలించామన్నారు. ఇసుక ఎక్కడ డంప్ చేశారు, అనుమతి ఉందా లేదా అని పరిశీలించిన తర్వాత చర్యలు చేపడుతామన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎస్ఎస్‌తాడ్వాయి: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని కాల్వపల్లిలో రూ.10లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. గ్రామాల్లో అంతర్గత రోడ్ల వ్యవస్థ పటిష్టంగా ఉంటే రవాణా మెరుగుపడి గ్రామాలు అభివృద్ధి పథంలో ఉంటాయన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అంతర్గత రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సర్పంచ్ సంపత్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పీరీల నరేష్, జాగృతి మహిళా అధ్యక్షురాలు సంధ్య, సీనియర్ నాయకులు కొమురయ్య, పిల్లి కుమార్, కొప్పుల బాబు, జగన్, రజనీకర్ రెడ్డి, ధర్మయ్య, జగదీష్, అమరేందర్ పాల్గొన్నారు.


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాగజ్యోతి

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం..

- ఎమ్మెల్యే సీతక్క

మంగపేట: పోస్టు కార్డు ఉద్యమం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండలంలోని మల్లూరులో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మడి సోమయ్య అధ్యక్షతన ఆపార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ.. దేశాన్ని కాపాడుకునేందుకు దేశ ప్రజలను ఏకం చేసేందుకు రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రకు దేశ నలుమూలల నుంచి వచ్చిన ప్రజా ఆదరణను చూసి ఓర్చుకోలేని కేంద్ర ప్రభుత్వం రాహుల్‌పై అనర్హత వేటు వేసిందని ఆరోపించారు. అనర్హత వేటును ఎత్తి వేసేందుకు పోస్టు కార్డు ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎమ్మెల్యే ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా జయరాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రావణ్‌కుమార్, వెంకన్న, వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, నర్రా కిశోర్, సాంబశివరావు, ప్రధాన కార్యదర్శులుగా నర్సయ్యగౌడ్, సమ్మయ్య, సహాయ కార్యదర్శిగా సర్వయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ, నాయకులు యానయ్య, భగవాన్‌రెడ్డి, కొమరగిరి సాంమ్రాజ్యం, కోడెల నరేష్, వెంగళ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

మండలంలోని అకినేపల్లిమల్లారానికి చెందిన లక్కి అనిల్‌కుమార్ తండ్రి పిచ్చయ్య ఇటీవ మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు.


మంగపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

నాయకులు క్షేత్ర స్థాయిలో ఉండాలి

ఏటూరునాగారం: ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా నాయకులు ప్రజాక్షేత్రంలో పనిచేయాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్రాలు అవలంభిస్తున్న పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. దేశం, రాష్ట్రంలో మార్పుకోరుకుంటున్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేలా పనిచేయాలన్నారు. నూతన మండల కమిటీ అధ్యక్షుడిగా చిటమట రఘు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లాల్ మహ్మద్, డొంగిరి బాబు, ఉపాధ్యక్షులుగా చెన్నూరి బాలరాజు, ఎండీ.రియాజ్, ప్రధాన కార్యదర్శిగా వావిలాల చిన్న ఎల్లయ్య, కార్యదర్శులుగా ఇర్సవడ్ల కిరణ్, ముమ్మనని రమేష్, సహాయ కార్యదర్శిగా ముద్రబోయిన రఘు, కార్యనిర్వహణ కార్యదర్శులుగా పాగ నాగరాజు, బొల్లె గాలీబు, కోశాధికారిగా యాకుబ్‌పాషా, అధికార ప్రతినిధిగా ముక్కెర లాలయ్య, కార్యవర్గ సభ్యులుగా తోట ప్రశాంత్, వంగపండ్ల రవి, శ్రీనివాస్, ముత్తేష్, సతీష్, రాంబాబు, రంజిత్, ధనరాజు, మోహన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం జెడ్పీటీసీ చందు, రాధిక, అరుణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న పాల్గొన్నారు.


ఇప్పలగడ్డలో పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు రూరల్(గోవిందరావుపేట): గోవిందరావుపేట మండలం ఇప్పలగడ్డ గ్రామానికి చెందిన రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సీతక్క ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. రవీందర్ చిత్రపటాని పూలమాలలు వేసి నిళులర్పించారు. అనంతరం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన కన్నబోయిన రాజక్క అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాజక్క మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, ముత్తినేని సదానందం, బత్తిని సాంబయ్య, శ్రీకాంత్, రవి, అశోక్, శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, కుమార్, మధు, సాంబయ్య పాల్గొన్నారు.

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు

పలిమెల: అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొదని ఎస్సై అరుణ్ అన్నారు. మండలంలోని ముకునూరు గ్రామంలోని బండారిగూడెంలో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో ఎస్సై అరుణ్ మాట్లాడుతూ.. మావోయిస్టులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వన్య ప్రాణులను చంపడం నేరమని, వాటికి హాని తలపెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఉదయమే పనులకు వెళ్లే వారు ఎండ వేడి తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కువగా నీరు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మొగుళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన శంకర్–సుమలత దంపతులు ఇద్దరు ఇటీవల అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందగా వారి పిల్లలు రమ్య, అఖి అనాథలైయ్యారు. దీంతో వారికి ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) జిల్లా ఉపాధ్యక్షుడు కొటం రమేశ్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.20,000 ఆర్థిక సాయం అందజేశారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్, జిల్లా నాయకులు నీరటి రాజు, అల్లి రాజు, తాళ్ల రవి, ముదిరాజ్ పెద్దలు పాల్గొన్నారు.

రైతు సంఘాలు బలోపేతం కావాలి

ములుగు రూరల్(గోవిందరావుపేట): హక్కుల సాధన కోసం రాష్ట్రంలోని రైతు సంఘాలు బలోపేతం కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పస్రాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అఖిల భారత కిసాన్ సభ 87వ ఆవిర్భావ వేడుకలు ఈ నెల 11న పస్రాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు రామస్వామి, సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, గొంది రాజేష్, క్యాతం సూర్యనారాయణ, నాగరాజు, మల్లారెడ్డి, మహేందర్, నర్సింహ, సారయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చంద్రారెడ్డి

రాంజీగోండు సేవలు మరువలేనివి

కాళేశ్వరం: రాంజీగోండు సేవలు మరువలేనివని ఆదివాసీ, తుడుందెబ్బ నాయకులు అన్నారు. మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ఆదిముక్తీశ్వర స్వామి ఆలయం ఆవరణలో తుడుందెబ్బ, నాయకపోడ్ సేవాసంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ పోరాట యోధుడు రాంజీగోండు ఆదివరం జయంతిని నిర్వహించారు. రాంజీగోండు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివాసీలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్యంలో తొలి ఉద్యమకారుడు మర్శకోల రాంజీగోండు అన్నారు. ఆయన ఉద్యమాన్ని అనిచివేసే కుట్రలో సమాంతులు వెయ్యిమంది గోండులను మర్రిచెట్టుకు ఉరితీశారన్నారు. అమరుల పోరాట ఫలితంతోనే ఆదివాసీల మనుగడ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చల ఎర్రయ్య, నాయకపోడ్ సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి గుంటి రమేష్, జిల్లా వర్కింగ్‌ప్రసిడెంట్ కందేల రామచంద్రం, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు మడే కుమార్, నాయకులు సుంకరి మల్లేష్, రాంనేని అశోక్, కిరణ్, మంగాయి సడువలి, ఇనుముల సంతోష్, రవీందర్, నాగరాజు, వెంకటయ్య, మంగాయి లక్ష్మణ్, బాపులు ఉన్నారు.


రాంజీగోండు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నిర్లక్ష్యంగా వదిలేశారు!


నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్

చాలా చోట్ల బస్ షెల్టర్ లేక ప్రజలు చెట్ల కింద, షాపుల ముందు నిల్చుంటూ ఇబ్బందులు పడుతున్నారు. లేని కాడలేకపోయినా ఉన్న చోట ఉండి లాభం లేకుండా పోయింది. చిట్యాల మండల కేంద్రంలో ప్రయాణికుల ఇబ్బంది దృష్ట్యా 2016లో రూ.24.8లక్షల నిధులతో బస్ షెల్టర్ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. దీంతో మండల ప్రజలు ఎంతో సంబురపడ్డారు. కానీ పనులు పూర్తయి నాలుగు సంవత్సరాలు అవుతున్నా ప్రారంభించకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో బస్ షెల్టర్ అలంకారప్రాయంగా మిగిలిపోయింది.

\- చిట్యాల

రూ.24.8లక్షల నిధులతో బస్‌షెల్టర్ నిర్మాణం

- పనులు పూర్తయి నాలుగు ఏళ్లు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ప్రయాణికుల సౌకర్యార్థం మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద నూతన బస్‌షెల్టర్ నిర్మాణానికి 2016లో రూ.24.8లక్షల నిధులతో అప్పటి స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తయి నాలుగు సంవత్సరాలు దాటినా పాలకులు, సంబంధిత అధికారులు ఇంతవరకు ప్రారంభించపోవడంతో బస్సులు చౌరస్తా నుంచే వెళ్తున్నాయి. రూ.లక్షలు వెచ్చించి లక్షణంగా వదిలేసినట్టుగా అధికారుల పరిపాలనా ఉందని ప్రయాణికుల వాపోతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న బస్‌షెల్టర్ ప్రారంభించకపోవడానికి గల కారణాలు ఎంటోనని అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులకు నిల్చునే నీడ లేక దుకాణాల ముందు గంటల తరబడి నిల్చుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం మండల కేంద్రం నుంచి జమ్మికుంట, పరకాల వంటి పట్టణాలకు వెళ్లే ప్రయాణికులు చౌరస్తాలో బస్‌ల కోసం ఎదురు చూస్తారు. ఇక మండలంలోని పలు గ్రామాలతో పాటు, టేకుమట్ల మండలం నుంచి చిట్యాలలోని ఇంటర్, డిగ్రీ, మోడల్ స్కూల్‌లకు బస్‌లలో విద్యార్థులు వస్తుంటారు. సాయంత్రం తిరిగి వెళ్లేటప్పుడు విద్యార్థులు ఇబ్బందులు పడుతూ షాపుల ముందు నిల్చుంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలం, ఎండాకాలంలో తిప్పలు తప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిసినప్పుడు ఎక్కడ ఉండాలో తెలియక తడుస్తూ దుకాణాల ముందు ఏర్పాటు చేసిన రేకుల ముందు నిల్చుంటూ తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నామని వాపోతున్నారు. ఇక వృద్ధుల పరిస్థితి మరి దారుణం. మొగుళ్లపల్లి, నవాబుపేటకు వెళ్లే ప్రయాణికులు ఆటోలో వెళ్లేదుకు నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్ వద్ద ఆటో పాయింట్ ఉండడంతో వారు సుమారు అర కిలో మీటర్ మేర నడిచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అదే నూతన బస్‌షెల్టర్ ప్రారంభమైతే బస్సులు అక్కడి వరకు వెళ్లడంతో ఆయా గ్రామాల ప్రయాణికులకు ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత అధికారులు స్పందించి బస్‌షెల్టర్‌ను ప్రారంభిస్తే ప్రయాణికులకు నీడతో పాటు, పలు గ్రామాల ప్రజలకు నడకభారం తగ్గుతుందని స్థానికులు తెలుపుతున్నారు.

తక్షణమే ప్రారంభించాలి



మండల కేంద్రంలో నూతనంగా బస్‌షెల్టర్‌ను నిర్మించి దాన్ని ఎందుకూ పనికి రాకుండా చేస్తున్నారు. మంత్రులు ఎంతో ఆర్భాటంగా నూతన బస్‌షెల్టర్ నిర్మాణాన్ని ప్రారంభించి అంతే నిర్లక్ష్యంగా వదిలేశారు. రాత్రి వేళల్లో ప్రయాణికులు చౌరస్తా నుంచి నవాబుపేట వైపుకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా బస్‌షెల్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత ఆర్టీసీ అధికారులు తక్షణమే చొరవ తీసుకుని ప్రారంభించాలి.

\- వెంకటేష్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు, చిట్యాల

సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి రూరల్: కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు వెంటనే పరిష్కరించాలని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ అన్నారు. ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన పల్లె పల్లెకు ఓబీసీ–ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం ఆదివారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని కాసీంపల్లి గ్రామంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ..కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. కాశింపల్లి బాలాజీనగర్‌లో మిషన్ భగీరథ నీళ్ల పూర్తి స్థాయిలో అందించక పోవడం వల్ల ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్రఇబ్బంది పడుతున్నారని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బట్టు రవి, ముత్యాల శ్యామ్, కంబాల రాజయ్య, సూర మహిపాల్, నాంపల్లి కుమార్, జోడు కృష్ణ, కొడాలి రాజు ,తోటి రాజు, బండి వెంకటేశర్లు, చల్లా అనిల్, కొమురయ్య, శంకరయ్య పాల్గొన్నారు.